

## దోపిడీ ఘటనను రాజకీయం చేయడం తగదు

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్
అసెంబ్లీ నియోజకవర్గా ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

7 లో

Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

మంగళవారం, 05 మే 2026

పేజీలు 10:

## బిజెపి సంబరాలు

తిమ్మాపూర్, ప్రజాతీర్పు:

పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి ఘన విజయం పట్ల తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సోమవారం సాయంత్రం నుస్తులాపూర్ స్టేజి వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ , అస్సాం, పుదుచ్చేరి మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం ప్రధాని మోదీ పనితీరుకు , ప్రజలు బిజెపి పట్ల పెట్టుకున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు. ముఖ్యంగా పశ్చిమబెంగాల్ లో బిజెపి గెలుపు చారిత్రకమైందన్నారు. దశాబ్ద కాలంగా పశ్చిమబెంగాల్ దుర్మార్గుల చేతుల్లో బందీ అయిందని, దశాబ్దకు కాలంగా బెంగాల్లో చీకటి పాలన కొనసాగిందన్నారు. ప్రధానంగా మమత బెనర్జీ రాక్షస పాలనకు బెంగాల్ ప్రజలు చమర గీతం పాడారన్నారు. మూడు రాష్ట్రాల్లో బిజెపికి భారీ విజయాన్ని అందించిన ప్రజలందరికీ తిమ్మాపూర్ మండల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,రామిడీ మల్లారెడ్డి,బూట్ల శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్,గండ్ల రాము, తదితరులు పాల్గొన్నారు



## రేవంత్, కేటీఆర్ చీకటి దోస్తులు

- గేమ్ ఛేంజర్ కాదు...తెలంగాణ లూటర్
- కేటీఆర్, రేవంత్ చీకటి దోస్తులు
- ఇండీ కూటమి ముక్కలైంది
- కాంగ్రెస్ ను ఇక ఏ పార్టీ నమ్మే పరిస్థితి లేదు
- దేశమంతా కాషాయ గాలి వీస్తోంది
- కరీంనగర్ లో రేవంత్, కేటీఆర్ లపై విరుచుకుపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్





కరీంనగర్ బ్యూరో, ప్రజాతీర్పు:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గేమ్ ఛేంజర్ కాదని, తెలంగాణ లూటర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. తెలంగాణ సొమ్మును దోచుకుని కేరళ ఎన్నికల్లో ఖర్చు చేశారని మండిపడ్డారు. రేవంత్ గేమ్ ఛేంజర్ అయితే... తమిళనాడు, పుదుచ్చేరి, అసోం రాష్ట్రాల్లోనూ ప్రచారం చేశారు కదా? అక్కడెందుకు గెలవలేదు?అని ప్రశ్నించారు. రేవంత్ గేమ్ ఛేంజర్ అయితే రాహుల్ గాంధీ పప్పు సుద్దేనా? అని ఎద్దేవా చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ 3 రాష్ట్రాల్లో గెలవడంపట్ల సంతోషం వ్యక్తం చేసిన బండి సంజయ్ ఇది త్రిమూర్తుల (మోదీ, అమిత్ షా, నితిన్ నబిన్) విజయమని అభివర్ణించారు. కాందిశీకుల భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కుమ్మక్కయ్యారని, త్వరలో ఆధారాలను బయటపెడతానంటూ మాజీమంత్రి కేటీఆర్

7 లో

## రేవంత్ సర్కారు తీరుపై కేసీఆర్ ఫైర్



- సీఎం వెంటనే మేల్కొని చర్యలు తీసుకోవాలి
- గాయపడిన వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ
- ప్రభుత్వం ప్రజల ప్రాణాలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణ
- రాష్ట్రంలో పరిపాలన కుప్పకూలుతోందని ఘాటు విమర్శ
- కరీంనగర్ ఘటనపై తీవ్ర విమర్శలు

కరీంనగర్ బ్యూరో, ప్రజాతీర్పు:

కరీంనగర్ లో కేటీఆర్ నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కరీంనగర్‌లో జరిగిన దారుణ ఘటనపై బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అయన పర్యటించారు. ఈ సందర్భంగా కరీంనగర్ లో ఏర్పాటు చేసిన . ఆయన మాట్లాడుతూ, ఈ ఘటన రాష్ట్రానికి మాయని మచ్చగా

7 లో



Bhavani Publication Trust
https://prajatheerpudaily.com
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
మంగళవారం, 05.05. 2026

# రేవంత్ రెడ్డి పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

- సీఎం వెంటనే మేల్కొని చర్యలు తీసుకోవాలని డిమాండ్
- గాయపడిన వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ
- ప్రభుత్వం ప్రజల ప్రాణాలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణ
- రాష్ట్రంలో పరిపాలన కుప్పకూలుతోందని ఘాటు విమర్శ
- కరీంనగర్ ఘటనపై తీవ్ర విమర్శలు

కరీంనగర్ బ్యూరో, ప్రజాతీర్పు:

కరీంనగర్ లో కేటీఆర్ నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కరీంనగర్‌లో జరిగిన దారుణ ఘటనపై బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అయన పర్యటించారు. ఈ సందర్భంగా కరీంనగర్ లో ఏర్పాటు చేసిన . ఆయన మాట్లాడుతూ, ఈ ఘటన రాష్ట్రానికి మాయని మచ్చగా నిలిచిందని పేర్కొన్నారు.కరీంనగర్‌లో పట్టపగలే దుండగులు నగల దుకాణంలోకి చొరబడి, సుమారు నాలుగు నుంచి ఐదు కోట్ల రూపాయల విలువైన ఆభరణాలను దోచుకెళ్లారని తెలిపారు. సంఘటన జరిగి 32 గంటలు గడిచినా ఇప్పటికీ ఒక్కరిని కూడా పోలీసులు అరెస్ట్ చేయకపోవడం దారుణమని విమర్శించారు. ఈ ఘటనతో కరీంనగర్ ప్రజలు భయాందోళనలకు గురయ్యారని అన్నారు.ప్రభుత్వం ఈ ఘటనను తేలికగా తీసుకుంటోందని, బాధ్యత తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్ర హోంశాఖ ముఖ్యమంత్రి చేతిలోనే ఉండగా, పోలీసులు ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు. మునుపటి కెసిఆర్ ప్రభుత్వంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇచ్చామని, పోలీసులకు వనరులు, వాహనాలు సమకూర్చామని గుర్తుచేశారు. సీసీ కెమెరాలు, ఇంటర్‌సెప్టర్ వాహనాలు వంటి చర్యలతో నేరాలను నియంత్రించామని అన్నారు.ప్రస్తుతం రేవంతరెడ్డి పాలనలో రాష్ట్రం బిహార్, యూపీ లాంటి పరిస్థితులకు దిగజారుతోందని తీవ్రంగా విమర్శించారు. రాజధాని ప్రాంతంతో పాటు కరీంనగర్‌లో కూడా భద్రత లోపించిందని అన్నారు.దుండగులు మాస్కులు కూడా ధరించకుండా తిరిగినా, వారిని పట్టుకోలేకపోవడం పోలీసుల వైఫల్యమని కేటీఆర్ అన్నారు. వెంటనే నాకాబందీ చేసి నిందితులను పట్టుకోవాల్సిందని సూచించారు.ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి ప్రజలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గాయపడిన వారికి తమ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.చివరగా, తెలంగాణలో శాంతిభద్రతలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, పోలీసులు తమ విధులు సమర్థంగా నిర్వర్తించాలని కేటీఆర్ స్పష్టం చేశారు.






# కేటీఆర్, రేవంత్ చీకటి దోస్తులు



కరీంనగర్ బ్యూరో, ప్రజాతీర్పు:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గేమ్ ఛేంజర్ కాదని, తెలంగాణ లూటర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. తెలంగాణ సొమ్మును దోచుకుని కేరళ ఎన్నికల్లో ఖర్చు చేశారని మండిపడ్డారు. రేవంత్ గేమ్ ఛేంజర్ అయితే... తమిళనాడు, పుదుచ్చేరి, అసోం రాష్ట్రాల్లోనూ ప్రచారం చేశారు కదా? అక్కడెందుకు గెలవలేదు?అని ప్రశ్నించారు. రేవంత్ గేమ్ ఛేంజర్ అయితే రాహుల్ గాంధీ పప్పు సుద్దేనా? అని ఎద్దేవా చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ 3 రాష్ట్రాల్లో గెలవడంపట్ల సంతోషం వ్యక్తం చేసిన బండి సంజయ్ ఇది త్రిమూర్తుల (మోదీ, అమిత్ షా, నితిన్ నబిన్) విజయమని అభివర్ణించారు. కాందిశీకుల భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కుమ్మక్కయ్యారని, త్వరలో ఆధారాలను బయటపెడతానంటూ మాజీమంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా తీవ్రంగా స్పందించారు. "కేటీఆర్... 48 గంటలు టైమిస్తున్నా. నువ్వు మనిషివైతే ఆధారాలను బయటపెట్టు. లేకుంటే నువ్వు చీమకంటే హీనమైన వాడివని ఊరూవాడా ప్రచారం చేస్తా. నిన్ను కరీంనగర్ లో అడుగుపెట్టనీయబోను"అని సవాల్ విసిరారు. కేటీఆర్ కు దమ్ముంటే... బండి సంజయ్, కేటీఆర్ ఆస్తులపై విచారణ జరిపించేందుకు సిద్ధం కావాలని అన్నారు. ఈరోజు సాయంత్రం కరీంనగర్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై స్పందించారు

## సుందరగిరిలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో

# శకటోత్సవ ఘనంగా వేడుకలు



ప్రజాతీర్పు: చిగురుమామిడి:

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం శకటోత్సవం(బండ్లు తిరుగుట) కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ చోల్లేటి శంకరయ్య,గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి,ఆలయ అధికారుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఎడ్ల బండ్లను,వాహనాలను పూలమాలతో, విద్యుత్ బల్బులతో అందంగా అలంకరించి గుడి చుట్టూ తిప్పారు. ఈ శకటోత్సవం కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై విజయవంతం చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో స్వామి వారి కళ్యాణం,శకటోత్సవం కార్యక్రమాలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. వెంకటరమణా గోవిందా... గోవిందా అంటూ ఆలయం పరిసరాలు మార్మోగాయి. ఈనెల 5న మంగళవారం తెల్లవారుజామున 4గంటల నుండి స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో భక్తులు వీలైనంత త్వరగా వచ్చి స్వామివారిని దర్శించుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఆలయ చైర్మన్ చోల్లేటి శంకరయ్య,గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకట రమణారెడ్డి,ఆలయ ధర్మకర్తలు జీల సంపత్ యాదవ్,ఎనగందుల శారద లక్ష్మణ్,శేషు నరసింహాచార్యులు, వార్డు సభ్యుడు శ్రీమూర్తి శ్రీనివాస్,రామోజీ కృష్ణమాచారి,గందే సంతోష్,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,గుర్రం రవీందర్ రెడ్డి,పద్మ,బద్దం మల్లారెడ్డి,నిజానం శ్రీనివాస్,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు



## కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు

**సెక్రటరీ శైలజ రామయ్యర్‌ను ఆహ్వానించిన ఈఓ.**

మల్యాల, ప్రజాతీర్పు:

జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఈఓ ఎస్ అంజనారెడ్డి హైదరాబాద్ లోని చేనేత భవన్ కార్యాలయంలో రెవిన్యూ ఇండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ని కలసి ఆహ్వాన పత్రికను అందజేసి హనుమాన్ జయంతి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారుఈ సందర్భంగా జయంతి ఉత్సవాలను తేదీ10.05 .2026 నుండి తేదీ 12.05.2026 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చక చిరంజీవి , వేదపండితులు పెద్దన్న శర్మ, సూపరింటెండెంట్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ ఘటనను రాజకీయం చేయడం తగదు..

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్**

**అసెంబ్లీ నియోజకవర్గా ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్ మే 4 ప్రజాతీర్పు:

కరీంనగర్ దోపిడీ కాల్పుల ఘటన పై బీఆర్ఎస్ బిజెపి నాయకులు రాజకీయం చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గా ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సూచించారు. కేంద్రం మంత్రి బండి సంజయ్, బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకరు పాడి కౌశిక్ రెడ్డిఆపత్కాలంలో బాధితులకు అండగా నిల్వాల్సింది పోయి ప్రజల్లో అభద్రత భావం నెలకొనేలా రాజకీయం చేయడం తగదని మండిపడ్డారు. ప్రతిదీ రాజకీయం చేయడం బిఆర్ఎస్ బిజెపి నేతలకు అలవాటుగా మారిందని పేర్కొన్నారు. పీఎంజే జువెలర్స్ లో కాల్పుల ఘటనలో గాయపడి కరీంనగర్ లోని వెంకటాద్రి రెనే అపోలో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం సాయంత్రం వెలిచాల రాజేంద్రరావు పరామర్శించారు. ఈ సందర్భంగా కాల్పుల ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జ్యోతి నగర్ లోని పీఎంజే జ్యువెలర్స్ ను సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. ఘటన ఏవిధంగా జరిగింది అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అభరణాల చోరీపై ఆరా తీశారు ఈ సందర్భంగా మీడియాతో రాజేంద్రరావు మాట్లాడుతూ కరీంనగర్లో జరిగిన దోపిడీ కాల్పుల ఘటన పై బిఆర్ఎస్ బిజెపి నేతలు రాజకీయం చేయడం రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరైనది కాదన్నారు. కరీంనగర్లో శాంతిభద్రతల పరిరక్షణకు డైనమిక్ సిపి గౌష్ ఆలం



పోలీస్ అధికారులు నిత్యం ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని తెలిపారు. దోపిడీ కాల్పుల ఘటన జరిగిన వెంటనే స్పందించి సిపి తక్షణం చర్యలు తీసుకున్నారని చెప్పారు. పోలీస్ కమిషనర్ ఏసీపీ సీఐతో తాను మాట్లాడానని తెలిపారు గాయపడ్డ బాధితుల ఆసుపత్రి ఖర్చులు తాను భరిస్తానని వారి ఆరోగ్యం కుదుటపడిన తర్వాత వారి ఇంటికి వెళ్లి మరోసారి పరామర్శిస్తానని రాజేందర్ పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

## రుద్రంగిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు.

**- మట్టి ఆరోగ్యంపై రైతులకు అవగాహన**




రుద్రంగి, మే 4ప్రజాతీర్పు:

కేంద్రంలోని రైతు వేదికలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం వ్యవసాయ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి రైతులకు మట్టి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మట్టి ఆరోగ్య నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మట్టి పరీక్షలు చేయించుకొని, అందిన నివేదికల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా పంట దిగుబడి మరియు నాణ్యత పెరుగుతుందని తెలిపారు. అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల మట్టి నాణ్యత తగ్గుతుందని, సమతుల్య ఎరువుల వినియోగం మరియు సేంద్రీయ పద్ధతులు అనుసరించాలని సూచించారు. సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ,ఖాజూా జ్యోతి, నాయకులు, రైతులు పాల్గొన్నారు

## విజయోత్సవ సంబరాలు

ప్రజాతీర్పు:ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో పార్టీ విజయదుందుభి మోగించిన సందర్భంగా కార్యకర్తలు టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఈ విజయాలు పార్టీ విధానాలపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో ముందుండి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోల కృష్ణ, వరి వెంకటేష్, చీకటి మహేష్ తదితర బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



Bhavani Publication Trust

ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం, 05.05. 2026

# పోతుగల్ గ్రామంలో రైతు వారోత్సవం కార్యక్రమం విజయవంతం

**ప్రజాతీర్పు:** ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తా బాద్ మండలం పోతు గల్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యక్రమం)లో భాగంగా రైతు వేదికలో నిర్వహించిన "రైతు వారోత్సవం కార్యక్రమం" విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ, నేల నమూనాల సేకరణ విధానం, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం నాణ్యమైన విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించారు. నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం నిర్ణయించుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు మట్టి ఆరోగ్య కార్డులు పంపిణీ చేసి, వాటి ద్వారా పంట దిగుబడులు పెంచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. అనూష, అగ్రికల్చర్ ఈవో సౌమ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు మరియు రైతులు అక్కరాజు పరశురాములు,బాలయ్య,పోచయ్య తదితరులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# బిజెపి శ్రేణులు సంబురాలు

జమ్మికుంట, **ప్రజాతీర్పు:**



జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో మూడు రాష్ట్రాల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడాన్ని స్వాగతిస్తూ పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి, స్వీట్ పంపిణీ చేశారు, ఈసందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్ గార్లు మాట్లాడుతూ అస్సాం రాష్ట్రంలో మూడు సార్లు, పుదుచ్చేరి లో రెండవ సారి అధికారాన్ని బిజెపి పార్టీ కైవసం చేసుకుని, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో తొలిసారిగా బిజెపి పార్టీ రెండు వందల సీట్లతో అధికారాన్ని దక్కించుకున్న సందర్బంగా ఐదు రాష్ట్రాల్లో బీజేపీ కి ఓటు వేసిన ఓటరు మహాశయులకు కృతజ్ఞతలు తెలిపారు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బంగ్లాదేశ్, రోహ్యింగాల దొంగ ఓట్లతో గెలిచిన మమతాబెనర్జీ స్థానిక ప్రజలను, హిందు కుటుంబాల పై దాడులు చేస్తూ అభివృద్ధి కుంటుపడిందని మమతా బెనర్జీ పాలనతో విసిగిపోయిన ప్రజలు నరేంద్ర మోడీ గారి అవినీతి రహిత పాలనను నమ్మి బిజెపి కి పట్టం కట్టారని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు, ఈకార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి కైలాసకొటి గణేష్, ఆడువాల శ్రీధర్, రాజేష్ ఠాకుర్, నిరూపరాణి, ఆకుల తిరుపతి, పోచయ్య, రాయబారపు సురేష్, కొండ్లే నగేష్, యాంసాని సమ్మయ్య, ఉడుగుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ విజయోత్సవ సంబరాలు



రాయికల్, మే 4 **ప్రజాతీర్పు:**

ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో ఘన విజయం సాధిం చడంతో పాటు పశ్చిమ బెంగాల్‌లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం, తమిళనాడులో ఎన్డీఏ కూటమి కీలక పాత్ర పోషించే స్థితికి చేరుకోవడంతో మండలం కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని స్థానిక గాంధీ విగ్రహం వద్ద నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, స్వీట్లు పంచిపెట్టి టపాసులు కాలుస్తూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, పట్టణ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి మాట్లాడుతూ... ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ విజయపరంపర కొనసాగుతోందని, తమిళనాడులో ఎన్డీఏ కూటమి కింగ్‌మేకర్ పాత్రలో నిలవడం విశేషమన్నారు. ఇదే విజయోత్సాహంతో రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, రాష్ట్రంలో బీజేపీ ఓటు శాతం గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్లెడ చిన్న ధర్మపురి, ప్రధాన కార్యదర్శులు ఏనుగు రవీందర్ రెడ్డి, కూనరపు భూమేశ్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు సంకోజీ మహేష్, వట్టిమల్ల శ్రీను, కదార్ల శ్రీనివాస్, సింగని సతీష్, ఆల్లె నర్సయ్య, పీహెచ్‌సీ చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా నాయకుడు తిరుపతి నాయక్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం కరీంనగర్ డైరీ పనిచేస్తుంది

## కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు



**ప్రజాతీర్పు:** చిగురుమామిడి :

డైరీ అభివృద్ధికి పాల ఉత్పత్తిదారుడు ఎంత ముఖ్యమో వినియోగదారుడు కూడా అంతే ముఖ్యమని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు అన్నారు. సోమవారం చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో కరీంనగర్ డైరీ అనుబంధ సంస్థ పాల ఉత్పత్తిదారుల సంస్థ నూతన భవన ప్రారంభోత్సవాన్ని నవాబుపేట పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్,పాడి రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ పాడి రైతులు ఆవేశంతో కాకుండా ఆలోచనతో మెదులుతూ ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. పాడి రైతులు ప్రయివేట్ డైరీలను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రవేట్ యాజమాన్యాలు రైతు సంక్షేమాన్ని గురించి పట్టించుకోవన్నారు. వారు కేవలం ఆర్థికాభివృద్ధి దిశగా మాత్రమే కొనసాగుతారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేడు కరీంనగర్ డైరీ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారుల మన్నలను పొందుతూ అగ్రస్థానంలో కొనసాగుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం దూరదృష్టితో ఆలోచిస్తూ నడుస్తుందన్నారు. గ్రామంలో పాల ఉత్పత్తిదారుల అనుబంధ సంస్థ 1990 లో ప్రారంభించి పాడి రైతుల సహకారంతో నేటి వరకు కొనసాగుతుందన్నారు. పాల ఉత్పత్తిదారులకు సమస్యలు తలెత్తుతే సంస్థ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం చేసుకోవడానికి ఆస్కారం ఉందన్నారు. కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సంస్థ పాడి రైతులకు సంక్షేమ కార్యక్రమాలు కళ్యాణమస్తు,పాడి రైతు భరోసా పథకం,రైతు పిల్లలకు స్కాలర్షిప్,పశుగ్రాసం పారితోషకం,పాల నిధి వంటి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. కాబట్టి పాల ఉత్పత్తిదారులు ప్రయివేటు డైరీలను ఆశ్రయించి నష్టపోవద్దని సూచించారు. కరీంనగర్ డైరీ లిమిటెడ్ సంస్థ పాల ఉత్పత్తిదారుల అందరి సహకారంతో కొనసాగుతున్న సంస్థ అన్నారు. ఈ కార్యక్రమంలో డైరీ బోర్డు డైరెక్టర్ అంతం సత్యనారాయణ రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,హుస్నాబాద్ ఏరియా మేనేజర్ చింతపూల నాగయ్య,రూట్ సూపర్వైజర్ సీత రవి, అగ్రహారం మేనేజర్ రవీందర్,వెటర్నరీ అసిస్టెంట్ సురేష్,నవాబుపేట పాల ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి కుంబం శ్రీనివాస్,డైరెక్టర్లు ఇనుగాల నిరంజన్ రెడ్డి,గుళ్ళ నాగరాజు,పోతరవేణి రాజయ్య,కాశవేణి రాజయ్య,పిల్లి ప్రశాంత్, సంది రాంరెడ్డి,మంద రవీందర్,గుళ్ళ రవి,మర్రి ఐలయ్య,సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, బోయిని బాబు, బోయిని సతీష్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బోయిని విజయ్ కుమార్ పాడి రైతులు

# వేములవాడ గోశాలకు పోతుగల్ నుంచి పశుగ్రాసం -- గ్రామస్థుల సేవా స్ఫూర్తి

**ప్రజాతీర్పు:** ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామం నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన గోశాలలోని ఆవుల సంరక్షణ కోసం సోమవారం పశుగ్రాసాన్ని తరలించారు. జంగ నాంపల్లి ట్రాక్టర్ ద్వారా పశుగ్రాసాన్ని గోశాలకు చేరవేశారు. వేసవి కాలంలో ఆవులకు తగిన ఆహారం అందించాలనే ఉద్దేశంతో గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. గోమాతల సంరక్షణలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి అశోక్ తదితరులు పాల్గొని, గోశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు

# కట్కాపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం...

రాయికల్, మే 4**ప్రజాతీర్పు:**



ని కట్కాపూర్ గ్రామంలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పడాల పూర్ణిమ తిరుపతి, మాజీ ఎంపీపీ తిరుపతి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పడాల పూర్ణిమ తిరుపతి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రంలో గన్నె సంచులు అందుబాటులో ఉంచడంతో పాటు, సేకరించిన వడ్లను వెంటనే కేంద్రాల నుంచి తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు ధాన్యాన్ని కేంద్రాల నుంచి పూర్తిగా తరలించి రైతులకు నష్టం కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీసర్ సుజాత, కట్కాపూర్ సీఈఓ సుజాత, గ్రామ సమాఖ్య సంఘం అధ్యక్షురాలు ఆకుల లావణ్య, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెండల రాజేందర్, వార్డు సభ్యులు దావనపల్లి రాజులు, నాయిని రాజేందర్, బట్టు రంజిత్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు

# ప్రతిభ కనబరిచిన విద్యార్థికి గౌరవ వేతనం అందజేసిన సర్పంచ్

**ప్రజాతీర్పు:** మల్లాపూర్ 04:



మండలంలోని కొత్త దామరాజు పెల్లి గ్రామంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచిన ధరణికి గ్రామ సర్పంచ్ ఎగ్యారపు లింబాద్రి ఒక నెల రూపాల గౌరవేతనం 5000 రూపాయలను సోమవారం అందజేశారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు పరీక్షలో 100% ఫలితాలు హర్షదాయకమన్నారు. ఎన్నికలో ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ ఒక నేల వేతనాన్ని అందజేసినట్లు తెలిపారు. .. ఈ కార్యక్రమంలో నాయకులు బద్దం నర్సా రెడ్డి, నాయకులు మామిడి రాజశేఖర్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, బద్దం సుధాకర్ రెడ్డి, నిగ రవి, పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల సంబరాలు

**ప్రజాతీర్పు:** మల్లాపూర్ 04:



వెలువడిన అసెంబ్లీ ఫలితాలలో మూడు రాష్ట్రాలలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడంతో, మండల కేంద్రంలో స్థానిక భరతమాత కూడలి వద్ద బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు టపాకాయలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ, అమిత్ షా ప్రభంజనం కొనసాగుతుందని అన్నారు. రాబోయే రోజులలో తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్ర లక్ష్మి, ముత్యాల గంగారాజాం,ముస్కరి రాజు కుమార్, లవంగ శివకుమార్, ఉన్నారు